## ప్రశాంత వాతావరణంలో

# ఎన్నికలు నిర్వహించాలి

### తెలంగాణ రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్

మహబూబాబాద్, నవంబర్ 22 : శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరపాలని డీజీపీ అంజనీకుమార్ పోలీస్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో వీడియో కారెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అసాంఘిక శక్తులు, రౌడీ షీటర్ల కదిలికలపై ప్రత్యేక దృష్టి సారించి, అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, డీసీఆర్బీ సీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.



డీజీపీ అంజనీకుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ నుంచి పాల్గొన్న ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

# వాన నీటిని ఒడిసిపట్టి..

- సీఎం కేసీఆర్ సహకారంతో వాగులపై 28 చెక్‌డ్యాముల నిర్మాణం
- పాలకుర్తి నియోజకవర్గంలో 35 వేల ఎకరాలకు సాగునీరు
- మంత్రి ఎర్రబెల్లి కృషితో సస్యశ్యామలం

దేవరుప్పుల, నవంబర్ 22 : ఎప్పుడు ప్రగతిభవన్‌కు వెళ్లినా చేతుల్లో చెక్‌డ్యాములకు సంబంధించిన ఫైలే.. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి ఎర్రబెల్లిని చూడగానే 'వచ్చాడయ్యా.. చెక్‌డ్యాముల రావు..' అని సంబోధన.. పాలకుర్తి నియోజకవర్గంలో సాగునీటి కోసం నిత్యం పరితపించే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాను గెలిచిన మొదట్లో సాగునీరు లేక పడావు పడ్డ పొలాలు, రైతు కుటుంబాల వలసలు.. ఇళ్లకు తాళాలు చూసి చలించిపోయిన రోజులు.. నియోజకవర్గంలో ఎలాగైనా సాగు నీటి సమస్యను పరిష్కరించాలనే ధ్యేయంతో కృషి చేశారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టి సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యమిచ్చారు, చిన్ననీటి వనరులపై దృష్టి పెట్టడంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నాడు టీడీపీని టీఆర్ఎస్‌లో విలీనం చేశారు. ఎర్రబెల్లికి మంత్రి పదవి ఇస్తానని సీఎం కేసీఆర్ ఆహ్వానించినా 'పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కావాలి సార్..' అని అడిగి చెక్‌డ్యాంలకు నిధులు తెచ్చారు. 2014నుంచి నియోజకవర్గంలోని వాగులపై 28 చెక్‌డ్యాములు నిర్మించి 35వేల ఎకరాలకు సాగునీరందిస్తున్నారు. మరో 6 చెక్‌డ్యాంలకు నిధులు మంజూరు చేయించారు.

### చెక్‌డ్యాంల నిర్మాణంలో పాలకుర్తి టాప్

పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల, పెదవంగర, తొర్రూరు, రాయపర్తి మండలాల్లో ఎనిమిదేళ్లలో 28 చెక్‌డ్యాముల నిర్మాణం పూర్తి చేశారు. దీంతో వాగుల పరివాహక ప్రాంతాల్లో 20 మీటర్లలోతున ఉన్న భూగర్భ జలాలు నేడు 5 మీటర్ల లోతులోనే ఉన్నాయి. ప్రతి చెక్‌డ్యాం వద్ద కనీసం 500 ఎకరాలు, రెండు పంటలు సాగులోకి రాగా రైతులు సుభిక్షంగా ఉన్నారు. అధికారిక లెక్కల ప్రకారం 35 వేల ఎకరాలు సాగులోకి వచ్చినట్లు సమాచారం. వానకాలంలో చెక్‌డ్యాములు అలుగు దుంకుతున్న సమయంలో ఈ వాగులు నదులను తలపిస్తున్నాయి. కిలోమీటర్ల మేర నిలిచిన బ్యాక్ వాటర్ జీవనదులను గుర్తుకు తెస్తున్నది.



దేవరుప్పులలో నిర్మించిన చెక్‌డ్యాము వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరద (ఫైల్)

యశ్వంతాపూర్ వాగుపై దేవరుప్పుల మండలంలో 9 చెక్‌డ్యాములు నిర్మించగా అవి ఫలితాన్నిస్తున్నాయి. దేవరుప్పులలో రూ. 4.8 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించగా 355 ఎకరాలు ఆయకట్టుకు నీరందుతున్నది. కడవెండిలో రూ. 4.6 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించగా 363 ఎకరాలకు నీరందుతున్నది. పెదమడూరులో రూ. 4.1 కోట్లతో నిర్మించిన చెక్‌డ్యాముతో 337 ఎకరాలు, చిన్నమడూరు వాగుపై రూ. 2.74 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించగా 361 ఎకరాలకు, రాంభోజీగూడెంలో రూ. 4.4 కోట్లతో చెక్‌డ్యాము, గొల్లపల్లిలో రూ. 5.65 కోట్లతో చెక్‌డ్యాము, కోలుకొండలో రూ. 3.87 కోట్లతో చెక్‌డ్యాము, చౌడూరులో రూ. 4.37 కోట్లతో చెక్‌డ్యాముల నిర్మాణం జరిగింది. కొడకండ్లలో బయ్యన్నవాగుపై రూ. 2.69 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించగా 220ఎకరాల ఆయకట్టు, నర్సింగాపురంలో రూ. 2.38 కోట్లతో, నర్సింగాపురంలో రూ.2.38కోట్లతో చెక్‌డ్యాములు నిర్మించారు. తొర్రూరు మండలంలోని ఆకేరు వాగుపై బొమ్మెకల్‌లో రూ.5.3 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించగా 250 ఎకరాలు స్థిరీకరించబడింది. హరిపిరాలలో రూ. 4.2 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించగా 140 ఎకరాలకు సాగునీరందుతున్నది. కర్కాలలో రూ.4,45కోట్లతో చెక్‌డ్యాం నిర్మించగా 180 ఎకరాలు, జమస్తాన్‌పూర్‌లో రూ. 5కోట్లతో చెక్‌డ్యాము, అదే గ్రామంలో మరో చెక్‌డ్యాము రూ.4 కోట్లతో, సోమారంలో రూ.4.5 కోట్లతో, గుర్తూరులో రూ. 4.6కోట్లతో, కంఠాయపాలెంలో రూ.5.9 కోట్ల తో, సోమారపు తండాలో రూ.7.38 కోట్లతో, చీకటాయపాలెంలో రూ.3.96 కోట్లతో, కర్కాలలో రూ.3.3కోట్లతో చెక్‌డ్యాములు నిర్మించారు. పెదవంగర మండలంలో పాలేరు వాగుపై వడ్డేకొత్తపల్లి వద్ద రూ.2.56 కోట్లతో చెక్‌డ్యాము, పోచారంలో రూ.4.1 కోట్లతో చెక్‌డ్యాం నిర్మించారు. పాలకుర్తి మండలం దర్దేపల్లి వద్ద రూ.1.72కోట్లతో, బమ్మెర వాగుపై రూ.1.5కోట్లతో చెక్‌డ్యాం నిర్మించారు. రాయపర్తి మండలం ఆకేరు వాగుపై బంధనపల్లి వద్ద రూ. 3.06కోట్లతో, కొత్తూరులో రూ.3.10 కోట్లతో చెక్‌డ్యాములు నిర్మించారు. వీటితోపాటు మరో ఆరింటికి నిధులు మంజూరవగా టెండర్ దశలో ఉన్నాయి. వీటిలో తొర్రూరులో ఆకేరు వాగుపై పాతగుర్తూరు మాటు వద్ద రూ.4కోట్లతో, కొడకండ్లలో రెండు, నర్సింగాపురంలో మరో చెక్‌డ్యాము నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. పాలకుర్తి మండలం చిన్నవాగుపై వల్మిడి వద్ద రెండు చెక్‌డ్యాములను ఒక్కొక్కటి రూ.4 కోట్లతో నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయి.

# మీ దీవెనలు నాగజ్యోతికి ఉండాలి

- నిండు మనసుతో ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలి
- కెమెరా ముందు సీతక్క, కెమెరాల వెనుక సంచులక్క
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా
- ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

వెంకటాపూర్, నవంబర్22 : నాగజ్యోతికి ములుగు నియోజకవర్గ ప్రజల దీవెనలు, ఆశీస్సులు కావాలని, రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆమెను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండలకేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఎమ్మెల్సీ పోచంపల్లితో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మూడు నెలల పసికందు నుంచి నేటి వరకు నాగజ్యోతి నిత్యం ప్రజల మధ్య పెరిగిందని, ప్రజల కష్టాలు తెలిసిన నాయకురాలు అన్నారు. నాడు ఆమె తల్లిదండ్రులు భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ఎన్‌కౌంటర్‌లో మరణించారని గుర్తు చేశారు. ప్రభాకరన్న పోడు చేయిస్తే ఆ భూములకు పట్టాలు ఇచ్చింది సీఎం కేసీఆర్ అని తెలిపారు. ప్రజల మంచి కోసం ప్రాణాలు అర్పించిన వారి ఏకైక కుమార్తె నాగజ్యోతిని సీఎం కేసీఆర్ నేడు నియోజకవర్గ ప్రజల ముందు ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిపారన్నారు. ఉన్నత చదువులు చదివిన ఆమెను ప్రజలు నిండు మనస్సుతో దీవించి ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రచారం చేస్తున్న సీతక్క ములుగు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. కెమెరాల ముందు సీతక్కగా కొనసాగుతూ కెమెరాల వెనుక సంచులక్కగా మారిందని విమర్శించారు. డబ్బు సంచులను తీసుకొని వచ్చి నియోజకవర్గంలో వాటిని కొంత కూరగాయాల సంచులుగా మార్చి ఎక్కడి నుండో అడవులకు వచ్చిన వలస వాదులకు పంచి పెట్టిందే తప్పా ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కాదన్నారు. గ్రామాల్లోకి కాంగ్రెస్ నాయకులు వస్తే వారి అభ్యర్థి చేసిన పనులు ఏమిటో నిలదీయాలన్నారు. సీఎం కేసీఆర్‌కు ములుగు ప్రాంత ప్రజలపై ఎనలేని ప్రేమ ఉందని తెలిపారు. రామప్పకు యునెస్కో గుర్తింపులో సీఎం కేసీఆర్ పాత్ర ఎంతో ఉందని తెలిపారు. వెంకటాపూర్ మండల ప్రజలు నాగజ్యోతిని కడుపులో పెట్టుకోవాలని కోరా రు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని అన్నారు.

### ములుగును అభివృద్ధి చేసి చూపిస్తా

#### ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

ప్రజలు తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ములుగును సీఎం కేసీఆర్ ఆశీస్సులతో అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ప్రజలు తనకు అండగా నిలువాలని కోరారు. సీతక్క ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలిచి ములుగు నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్‌తో జిల్లా అభివృద్ధి చెందిందన్నారు. సీఎం కేసీఆర్ తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని, ప్రజలు ఇంటి బిడ్డగా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అయిన తర్వాత ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానన్నారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, జడ్పీటీసీ గై రుద్రమదేవి, దివంగత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ సతీమణి రమాదేవి, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న నాగజ్యోతి, పక్కన ఎమ్మెల్సీ పోచంపల్లి



రోడ్‌షోకు హాజరైన ప్రజలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED


★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

బిజినెస్ ఆఫర్



★ నో రిస్క్ మీ పెట్టుబడికి 10% ఆదాయం ప్రతి రోజు పొందండి (డైలీ సేల్స్ ప్రోడక్ట్) వెజ్-నాన్ వెజ్ పచ్చళ్ళు & కిరాణా ప్రోడక్ట్ వ్యాపారం కొరకు 2 లక్షలు ఇన్వెస్ట్ చేయువారు సంప్రదించండి. ల్యాండ్ పేపర్లు సెక్యూరిటి ఇవ్వబడును. సెల్: 8143909459
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565